RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే
MEDAK TODAY
తెలుగు దిన పత్రిక...

బుధవారం, 17 డిసెంబర్ 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 03 | సంచిక 40

**జీవితం..!**

మనిషి పుట్టినప్పుడు
శత్రువులు, మిత్రులు ఉండరు.
అలాగే చనిపోయిన తరువాత కూడా
శత్రువులు, మిత్రులు ఉండరు.
అయితే మధ్యలోనే మనం చేసే
పనులవల్ల, మన మాట తీరువల్లే
మనకు శత్రువులు, మిత్రులు
ఏర్పడతారు.....!

# 9 కేంద్రీయ, 16 నవోదయ విద్యాలయాలను మంజూరు చేయండి



**న్యూ ఢిల్లీ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిల్లీ పర్యటనలో ఉన్నారు. కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్‌తో ఆయన భేటీ అయ్యారు. తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌ను నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి అందజేశారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లకు పెట్టే ఖర్చును ఎస్ఆర్బీఎం పరిధి నుంచి తొలగించాలని రేవంత్ కోరారు. అనంతరం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్?తో సీఎం సమావేశమయ్యారు. నిర్మలా సీతారామన్‌తో రేవంత్ రెడ్డి నిర్మలా సీతారామన్‌తో రేవంత్ రెడ్డి4 లక్షల మందికి మెరుగైన విద్య అందుతుంది : తెలంగాణలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు సహకరించాలని రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. దిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిశారు. ఈ భేటీలో తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌ను కేంద్ర మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణలో 105 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. ఈ స్కూల్స్‌తో ప్రత్యక్షంగా, పరోక్షంగా 4 లక్షల మంది విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని నిర్మలా సీతారామన్‌కు రేవంత్ తెలిపారు. ఈ స్కూల్స్ నిర్మాణం, ఇతర విద్యా సంస్థల ఏర్పాటుకు 30 వేల కోట్ల రూపాయల వ్యయమవుతుందని వివరించారు. ఈ స్కూల్స్ కోసం తీసుకునే రుణాలను ఎస్ఆర్బీఎం నుంచి మినహాయించాలని కేంద్ర ఆర్థికమంత్రిని కోరారు. సానుకూలంగా స్పందించిన ధర్మేంద్ర ప్రదాన్ : తర్వాత కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసిన రేవంత్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. హైదరాబాద్?కు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ మంజూరు చేయాలని కోరారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన 200 ఎకరాల భూమిని ఇప్పటికే గుర్తించినట్లు కేంద్ర మంత్రికి తెలిపారు. వెంటనే తరగతులు ప్రారంభించడానికి ట్రాన్సిట్ క్యాంపస్ కూడా సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి కేంద్రమంత్రికి వివరించారు. ఐఐఎం ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేస్తే అవసరమైన వసతులు కల్పిస్తామని తెలిపారు. తెలంగాణలో పెరిగిన జిల్లాల సంఖ్యకు అనుగుణంగా 9 కేంద్రీయ విద్యాలయాలు, 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఆయా కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు అవసరమైన స్థలం, ఇతర వసతులు కల్పించడానికి సిద్ధంగా ఉన్నట్టు వివరించారు. సానుకూలంగా స్పందించిన ధర్మేంద్ర ప్రదాన్ యంగ్ ఇండియా స్కూల్స్ ప్రాజెక్టు డీపీఆర్ పంపాలని రేవంత్‌కు చెప్పారు. డీపీఆర్?ను పరిశీలించిన తర్వాత నిర?యం తీసుకుంటామని ప్రదాన్ చెప్పినట్టు ఆయనతో భేటీ తర్వాత ముఖ్యమంత్రి వివరించారు.

## నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా రాహుల్ గాంధీలకు బిగ్ రిలీఫ్




**ఢిల్లీ, డిసెంబరు16 :** నేషనల్ హెరాల్డ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ , రాహుల్ గాంధీ )లకు ఊరట దక్కింది. నేషనల్ హెరాల్డ్ కేసులో చార్జ్‌షీట్‌ను ఈడీ అధికారులు దాఖలు చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ కేసును పరిగణనలోకి తీసుకునేందుకు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది. నేషనల్ హెరాల్డ్ కేసులో కొత్తగా నమోదైన ఎఫ్ఐఆర్‌తో వచ్చే సమస్యలను పరిగణనలోకి తీసుకోవడానికి ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు దర్యాప్తు ఏ ఎఫ్ఐఆర్ ఆధారంగా విచారిస్తున్నారని ప్రశ్నించింది. కేవలం ఓ వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు జరుగుతోందని పేర్కొంది. ఈ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఇతర నిందితులు ఈ దశలో ఎఫ్ఐఆర్ కాపీని పొందేందుకు అర్హులు కారని కూడా న్యాయస్థానం స్పష్టం చేసింది. అయితే, ఈ విషయంలో తదుపరి దర్యాప్తు కొనసాగించడానికి ఈడీ అధికారులకు అనుమతి ఇచ్చింది. ఈ కేసు బీజేపీ నేత సుబ్రమణియన్ స్వామి చేసిన ప్రైవేట్ ఫిర్యాదు, మేజిస్ట్రేట్ సమన్ల ఆదేశాలసారంగా పరిగణనలోకి తీసుకున్నట్లు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ప్రస్తావించింది. ఎఫ్ఐఆర్ నుంచి కాదని ఈ క్రమంలో విచారణ చేపట్టలేమని స్పష్టం చేసింది.

## కాంగ్రెస్ ఎమ్మెల్యేల బెదిరింపులకు భయపడవద్దు

### - కొత్త సర్పంచ్‌లకు కేటీఆర్ భరోసా



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అధికార మదం తలకెక్కిందని, ప్రజలను మరియు ప్రజాప్రతినిధులను చంపేస్తామంటూ బరితెగించి మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఖానా పూర్, షాద్ నగర్ నియోజకవర్గాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ వారికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలపై సుదీర్ఘంగా ప్రసంగించారు. "కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఇష్టం వచ్చి నట్టు ప్రవర్తిస్తున్నారు. ఒక ఎమ్మెల్యే అయితే 'నన్ను ఓడించి చంపేస్తే.. నేను మిమ్మల్ని గెలిచి చంపేస్తా' అని బహిరంగంగా బెదిరింపులకు దిగుతున్నారు. ఎమ్మెల్యేల ప్రవర్తన చూసి కాంగ్రెస్ కార్యకర్తలు కూడా గ్రామాల్లో అరాచకాలు చేస్తున్నారు. సర్పంచులు ఎవరూ ఇలాంటి బెదిరింపులకు లొంగవద్దు. ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వకపోవడానికి ఈ ఎమ్మె ల్యేలు ఎవరు? అవి వాళ్ల అబ్బ సొత్తు కాదు.. వాళ్ల అత్త సొత్తు కాదు. రేవంత్ రెడ్డి ఏమైనా తన భూములు అమ్మి గ్రామాలకు నిధులిస్తున్నారా అని ప్రశ్నించారు. ప్రజల పైసలతో కడుతున్న ఇళ్లకు అర్హులను ఎంపిక చేసే పూర్తి అధికారం గ్రామ సభలకు, సర్పంచులకే ఉంటుంది. ఎవడైనా అడ్డుతగిలితే తాట తీసి లైన్ లో పెట్టండి" అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలకే నిధులు దిక్కులేక ప్రపంచబ్యాం కుకు ఉత్తరాలు రాస్తున్నారని, అలాంటి సర్పంచ్ లకు ఏం ఇస్తారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రెండు సంవత్సరాల్లో ఒక్క రూపాయి కూడా గ్రామ పంచాయితీలకు ఇవ్వని కాంగ్రెస్, ఇప్పుడు ఎలా గ్రామాలకు నిధు లు ఇస్తారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ నేతలు తమ ఇండ్లు భూములు అమ్మి నిధులివ్వడం లేదని, ప్రజల సొమ్ములకు ధర్మకర్తలు మాత్రమే అని గుర్తుంచుకోవాలని కేటీఆర్ హెచ్చరించారు. గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు ఎవరి భిక్ష కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ఐదు అంచెల పాలనలో గ్రామ పంచాయతీలకు స్వయం ప్రతిపత్తి ఉందని గుర్తు చేశారు. "కేంద్ర ఫైనాన్స్ కమిషన్ నుంచి రావాల్సిన రూ. 3,500 కోట్ల నిధుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసి, రిజర్వేషన్లను 24% నుంచి 17%కి తగ్గించి హడావుడిగా ఎన్నికలు జరిపింది. ఫైనాన్స్ కమిషన్ నిధుల్లో 70 శాతం నేరుగా గ్రామ పంచాయతీలకే రావాలి. ఆ నిధులను ఆపే హక్కు ఏ ముఖ్యమంత్రికి గానీ, ఎమ్మెల్యేకు గానీ లేదు. మీ హక్కుల కోసం కొట్లాడండి, బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుంది" అని హామీ ఇచ్చారు. ఇందుకోసం జిల్లాకొక ప్రత్యేక లీగల్ సెల్ ఏర్పాటుతోపాటు, ప్రజాప్రతినిధులకు ప్రత్యేక శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు.

### తెలంగాణ టెట్ 2026 పరీక్షల షెడ్యూల్ విడుదల




**హైదరాబాద్:** తెలంగాణ టెట్ 2026 పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. జనవరి 3వ తేదీ నుంచి జనవరి 20వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిం చనున్నారు. సీబీటీ విధానం ద్వారా ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు ప్రకటించారు. మొత్తం 9 రోజుల్లో 15 సెషన్లలో ఈ పరీక్షలు జరగనున్నాయి. అభ్యర్థులు ఎక్కువగా ఉండటంతో ప్రతిరోజూ రెండు సెషన్ల చొప్పున పరీక్షలు నిర్వహించనున్నారు. మొదటి సెషన్ ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు నిర్వహించనున్నారు. ఆన్‌లైన్‌లో జరిగే ఈ పరీక్షలకు అభ్యర్థులు ముందుగానే హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకుని, పరీక్షా కేంద్రాలకు సరైన సమయానికి చేరుకోవాలని సూచించారు.

## యూరియా కొనుగోళ్ల కోసం సరికొత్త యాప్



**హైదరాబాద్, డిసెంబర్ 16:** యూరియా కొనుగోళ్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం మొబైల్ యాప్ తీసుకొస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. మంగళవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ.. రైతు వేదికల ద్వారా మొబైల్ యాప్‌పై రైతుల అభిప్రాయం సేకరించామన్నారు. మొబైల్ యాప్‌పై రైతుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు లేవని తెలిపారు. పత్తి అమ్మకం కోసం రైతులు కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకుంటున్నారని.. అది 100 శాతం సక్సెస్ అయిందన్నారు. రైతులకు స్లాట్ బుకింగ్ సహాయం కోసం రైతు వేదికల వద్ద ఏఈవోలు అందుబాటులో ఉంటారని తెలిపారు. రాజకీయ పబ్బం కోసం కొంతమంది వ్యక్తులు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. యూరియాను బ్లాక్‌లో పరిశ్రమల అవసరాలకు తరలిస్తున్నా రనే ఫిర్యాదులు ప్రభుత్వానికి అందాయన్నారు. యూరియా పక్కదారి పట్టకుండా నేరుగా రైతులకు అందే విధంగా మొబైల్ యాప్ పనిచేస్తుందని తెలిపారు. శాటిలైట్ ద్వారా పంటల సర్వేల కోసం జర్మనీ కంపెనీతో చర్చలు తుది దశలో ఉన్నాయన్నారు. ఆ అగ్రిమెంట్ కుదిరితే పంట వేసిన భూమికే రైతు భరోసా సహాయం ఇచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. కొండలు, గుట్టలకు భరోసా నిలిపేసి ఆ నిధులను ఫసల్ భీమకి ఉపయోగిస్తే బాగుంటుందని.. త్వరలో వీటిపై కేబినె ట్‌లో చర్చలు జరిపి నిర్ణయం తీసుకోబోతున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## ప్రధాని మోదీతో భేటీ విషయాలను లీక్ చేసిందెవరు



**ఢిల్లీ, డిసెంబరు16 :** ప్రధానమంత్రి నరేంద్రమోదీతో ఇటీవల తెలంగాణ బీజేపీ నేతలు సమావేశం అయిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో నేతలకు పలు కీలక అంశాలపై ప్రధాని మోదీ దిశానిర్దేశం చేశారు. అయితే ఈ భేటీలో ప్రస్తావించిన విషయాలు బయటకు వచ్చాయి. ఈ విషయంపై ఢిల్లీ వేదికగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీతో తెలంగాణ బీజేపీ ఎంపీల సమావేశంపై వచ్చిన లీకులపై కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీతో చర్చించిన విషయాలు బయటకు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఎవరో కావాలనే ఈ విషయాలను లీకు చేశారని ఫైర్ అయ్యారు. ఈ సమావేశంలో ప్రస్తావించిన అంశాలను బయటకు చెప్పొద్దని మోదీ చెప్పారని గుర్తుచేశారు కిషన్‌రెడ్డి. కానీ మీటింగ్‌లో జరిగిన విషయాలను బయటకు ఎవరు ఎందుకు చెప్పారని మండిపడ్డారు. వారెవరో చెబితే వారిపైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాని మోదీ మీటింగ్‌లో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని మాత్రమే చెప్పారని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీని మరింతగా బలోపేతం చేయాలని మోదీ కోరారని అన్నారు. దక్షిణాది నుంచి ఇప్పటివరకు ఇద్దరు ఉపరాష్ట్రపతులు అయ్యారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. రాహుల్‌గాంధీపై కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రధాని మోదీపై రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు సరికాదని అన్నారు. ఆయన అనైతికంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ స్థాయిని తగ్గించేలా రాహుల్ వ్యాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు. రాహుల్‌గాంధీ విపక్ష నేతగా ఉండటం దురదృష్టకరమని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## తెలంగాణలో వక్ఫ్ భూములపై దృష్టి పెట్టాం



**హైదరాబాద్, డిసెంబరు16 :** తెలంగాణలో వక్ఫ్ భూములపై దృష్టి పెట్టామని తెలంగాణ మంత్రి మహ్మద్ అజారుద్దీన్ వ్యాఖ్యానించారు. ప్రత్యేకంగా ఉమ్మీద్ పోర్టల్ ఏర్పాటు చేస్తున్నామని. ఇందుకోసం కొంత సమయం పడుతుందని పేర్కొన్నారు. ఉమ్మీద్ పోర్టల్‌లో గత 10 రోజులుగా టెక్నికల్ ఎర్రర్ ఏర్పడిందని చెప్పుకొచ్చారు మంత్రి అజారుద్దీన్. వక్ఫ్ భూముల ఎన్‌రోల్‌మెంట్‌కు కొంత సమయం పడుతుందని తెలిపారు. తప్పుడు పత్రాలతో భూములను అప్‌లోడ్ చేస్తే రిజెక్ట్ అవుతాయని వివరించారు. (మంగళవారం) సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. మొత్తం 63,180 ఎకరాల ఆస్తులు ఉన్నాయని తెలిపారు. వీటిలో 46 వేల ఎకరాల భూములు పోర్టల్‌లో నమోదు కాలేదని చెప్పుకొచ్చారు. 16,700 ఎకరాల భూములు పోర్టల్‌లో ఎక్కించారని వెల్లడించారు మంత్రి అజారుద్దీన్. పోర్టల్‌లో భూముల వివరాలు నమోదు చేయడానికి మరికొంత సమయం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశామని వివరించారు. గురుకులాల్లో ఫుడ్ ఫైయిజ నింగ్ విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకులాల్లో ఫుడ్ ఫాయిజన్ ఘటన దురదృష్టకరమని చెప్పుకొచ్చారు. ఈ విషయంలో తమ ప్రభుత్వం విచార ణకు అదేశించిందని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు మంత్రి అజారుద్దీన్. విద్యార్థులకు పెట్టె భోజనం 30 నిమిషాల ముందు అక్కడ అధికారులు, సిబ్బంది పర్యవేక్షించాలని ఆదేశించామని అన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. వక్ఫ్ భూముల అంశంపై చర్చించామని తెలిపారు. భూముల పరిరక్షణ కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పుకొచ్చారు మంత్రి అజారుద్దీన్. ఇప్పటికే ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు కేంద్ర ప్రభుత్వ పెద్దలకు లేఖలు రాశామని ప్రస్తావించారు. వక్ఫ్ భూముల రిజిస్ట్రేషన్ కోసం యాప్ సరిగ్గా పనిచేయడం లేదని అన్నారు. రాబోయే బడ్జెట్‌లో మైనార్టీల కోసం కొంత బడ్జెట్‌ను పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

## న్యాయస్థానాలంటే జగన్‌కు లెక్క లేదు



**అమరావతి, డిసెంబర్ 16:** వైసీపీ అధినేత, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన సీఎం.. న్యాయస్థానాల పట్ల జగన్ వ్యవహార శైలిని తప్పుపట్టారు. 'జగన్ తన అక్రమాస్తుల కేసుల్లో కోర్టుకు గైర్హాజరవుతాడు. సుప్రీంకోర్టు ఉత్తర్వులను అమలు చేస్తున్నా అభ్యంతరం వ్యక్తం చేస్తాడు. న్యాయస్థానాలంటే జగన్‌కు ఏమాత్రం లెక్కలేదు.' అంటూ విమర్శలు గుప్పించారు సీఎం. పరకామణి చోరీ కేసును సాధారణ కేసుగా చూడటాన్ని హైకోర్టు కూడా తప్పు పట్టిందని గుర్తు చేశారు సీఎం. భక్తులు కానుకగా సమర్పించిన సొమ్ము చోరీ కావటం సెంటిమెంట్‌తో ముడిపడిన అంశం అని.. పరకామణి లెక్కింపులో కూడా ఏఐ వాడాలని న్యాయస్థానాలు చెప్పటం శుభ పరిణామం అన్నారు. పీపీపీ వైద్య కళాశాలల విషయంలో వైసీపీ ఎంపీలు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను సైతం తప్పుదోవ పట్టించే యత్నం చేశారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. పీపీపీ విధానంపై తనను తప్పుదోవ పట్టించే యత్నం చేయవద్దని కేంద్ర ఆర్థిక మంత్రి గట్టిగా చెప్పటంతో వారు వెనుదిరిగారన్నారు. అన్ని రంగాల్లోనూ ఇది అమలవుతోందన్నారు సీఎం. దీని కారణ ంగా సీట్లు పెరగటంతో పాటు పేదలకు కార్పొరేట్ వైద్యం అందుతుందన్నారు. మధ్య ఉద్యోగ నియామక పత్రాలు అందచేయటం అభ్యర్థులకు గొప్ప అనుభూతినిస్తుందన్నారు ముఖ్యమంత్రి. నాడు డీఎస్సీ, నేడు యువగళం పేరిట పోలీసు కానిస్టేబుల్ నియామకాలు ఈ తరహా విధానం అందుకే అనుసరిస్తున్నామని చెప్పారు సీఎం చంద్రబాబు.

# చిట్యాల మాజీ సర్పంచ్ వెంకటేశం తల్లి పట్లోరి.లలిత మృతి

**- నివాళులర్పించిన మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి.**

మెదక్ మండలం డిసెంబర్ 16 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి

మెదక్ మండలం చిట్యాల మాజీ సర్పంచ్ పట్లోరి.వెంకటేశం తల్లి పట్లోరి. లలిత సోమవారం అనారోగ్యంతో మ ృతిచెందారు.ఈ విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్,మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి మంగళవారం చిట్యాల గ్రామానికి చేరుకొని పట్లోరి.లలిత మ ృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మాజీ సర్పంచ్ వెంకటేశంను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ,మనోధైర్యాన్ని కల్పించారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ తల్లి లలిత అనాగోగ్యంతో మ ృతి చెందడం చాల బాధాకరం అని అన్నారు. అదేవిదంగా పెరూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు



రామన్నగారి.శేఖర్ తండ్రి రామన్నగారి. పోచయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు.ఈ విషయం తెలుసుకున్న పద్మ



దేవేందర్ రెడ్డి మంగళవారం పేరూరు గ్రామం చేరుకొని పోచయ్య చిత్ర పటానికి పూలమాలలతో నివాళు లర్పించారు.శేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు. వీరి వెంట మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం . ఆంజ గౌడ్ ,మాజీ ఎంపీపీ కొత్తపల్లి కిష్టయ్య,మాజీ ఎంపీటీసీ యాదగిరి,నాయకులు రామచంద్ర రెడ్డి, యదా గౌడ్,యాదగిరి, ఏగొండ తదితరులు ఉన్నారు.

# పోలంపల్లి సర్పంచ్ ని సన్మానించిన మాల మహానాడు రాష్ట్ర నాయకులు




చేగుంట డిసెంబర్ 16 మెదక్ టుడే న్యూస్ చేగుంట మండలంలోని పోలంపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన కొండి రాజ్యలక్ష్మి స్వామి నీ మాల మహానాడు రాష్ట్ర నాయకులు ఇద్దరికీ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి సామల అశోక్, చందంపేట మాజీ సర్పంచ్ రొండ సిద్దరాములు , చేగుంట మండలం మాజీ ఎంపీపీ కర? పాండు శాలువాతో సత్కరించడం జరిగింది..

# నర్సాపూర్ పట్టణంలోని రెడ్ ఫోర్ట్ రెస్టారెంట్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ద్విచక్ర వాహన ప్రమాదానికి గురై తీవ్ర రక్తస్రావంతో రోడ్డుపై పడిపోయాడు.

మెదక్ జిల్లా నర్సాపూర్ డిసెంబర్ 16 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి

అదే సమయంలో శివంపేట్ నుంచి మెదక్ వైపు ప్రయాణిస్తున్న మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావుఈ ఘటనను గమనించి వెంటనే స్పందించారు. పరిస్థితి తీవ్రతను గుర్తించిన ఎస్పీ ఆర్ఐ శైలేందర్ కి గాయపడిన వ్యక్తిని వెంటనే సమీప ఆసుపత్రికి తరలించాలని సూచించారు.ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పోలీసు సిబ్బంది వెంటనే సహాయక చర్యలు చేపట్టి, గాయపడిన వ్యక్తిని అంబులెన్సులో ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. అదే సమయంలో ఘటన స్థలంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా కొందరు సిబ్బంది ట్రాఫిక్ నియంత్రణ చేపట్టారు.ఘటన సమయంలో అక్కడ పెద్ద సంఖ్యలో ప్రజలు ఉన్నప్పటికీ గాయపడిన వ్యక్తికి సహాయం చేయడానికి ఎవరు ముందుకు రాలేదు. పోలీసు సిబ్బంది సహాయం



చేయాలని కోరగా కొందరు ముందుకు వచ్చి సహకరించారు



# వల్లూర్ ఉప సర్పంచ్ గా మంగళి ( మియాపురం)రేఖ

చేగుంట డిసెంబర్ 16 మెదక్ టుడే న్యూస్ నార్సింగ్ మండల0 వల్లూరు గ్రామానికి చెందిన మంగలి ( మియాపురం)రేఖ వైఫ్ ఆఫ్ మధును ఉపసర్పంచిగా ఎన్నుకున్నారు.రెండవ వార్డ్ నెంబర్ గా ఏకగ్రీవం అయినారు.వారిని మొన్న జరిగిన స్థానిక సంస్థ రెండవ విడత ఎన్నికల్లో సర్పంచిగా వినోద్ కుమార్, ఉపసర్పంచిగా మంగలి రేఖ వైఫ్ ఆఫ్ మధు ఎన్నుకున్నారు. రేఖ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను గెలిపించినందుకు గ్రామస్తులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.కుటుంబ సభ్యులు అందరూ స్వీట్లు పంచుకొని సంబరాలుచేసుకున్నారు.గ్రామస్తులు అందరూ పటాకులు పేల్చి సంబరాలు చేసుకున్నారు.



# నర్సాపూర్ పట్టణంలో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందరరేగ బి వి ఆర్ ఐ టి పోలీస్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు దీనికి ముఖ్యఅతిథిగా మెదక్ అదనపు ఎస్పి మహేందర్ హాజరయ్యారు

మెదక్ నర్సాపూర్ పట్టణం డిసెంబర్ 16 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి

నర్సాపూర్ పట్టణంలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందరరేగా బి వి ఆర్ ఐ టి కళాశాలలో పోలీస్ సిబ్బందికి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ హాజరయ్యారు.ఈ సందరరేగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, మొదటి విడత, రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించినందుకు అదనపు ఎస్పీ అభినందించారు. మూడవ విడత ఎన్నికలను కూడా అదే విధంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఓటరు ఎలాంటి భయాలు లేకుండా స్వేఛారేయుతంగా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికలు న్యాయబద్ధంగా, పారదర్శకంగా నిర్వహించడంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో అమలులో ఉండే





ప్రవర్తనా నియమావళి, పోలింగ్ ప్రక్రియ, చట్ట విరుద్ధ ప్రచారాలు, తప్పుడు సమాచార వ్యాప్తిపై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వివరించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్ట భద్రతా చర్యలు చేపట్టిందని,




ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. అలాగే, పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన భద్రతా చర్యలను సిబ్బందికి వివరించారు.

# జిహెచ్ఎంసి డిలిమిటేషన్ విభజనలపై ఆమీన్పూర్ ప్రజల అభ్యంత్రాల నివేదన పునర్విమర్శ చేయవలసిందిగా వినతి.





అమీన్పూర్ డిసెంబర్ 16 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

మేము ఆమీన్పూర్ వాసులం, మా ప్రాంతంలో జరగాల్సిన వార్డులు విభజనల (డిలిమిటేషన్) విషయంలో మా అసంత ృప్తిని మీ ద ృష్టికి తీసుకువస్తున్నాము. ఆమీన్పూర్ జనాభా దాదాపు 1,00,000 మంది ఉన్న నేపథ్యంలో, సమర్థవంతమైన పరిపాలన కోసం కనీసం 3–4 డివిజన్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని మా అభిప్రాయం.కానీ, ప్రస్తుత ప్రతిపాదనలో కేవలం రెండు డివిజన్లు (270 %--% అమీన్పూర్ , 271 %--% సుల్తాన్పూర్) మాత్రమే చూపించబడడం ప్రజల అభిలాషలకు అనుగుణంగా మరియు పరిపాలన సౌలభ్యంగా లేదు ఈ ప్రాంతం రోజురోజుకూ అభివ ృద్ధి చెందుతూ జనాభా పెరుగుతున్నందున, విభజనలను పునర్‌సమీక్షించి కనీసం 3 నుండి 4 డివిజన్లు ఏర్పాటు చేయవలసిందిగా మనవి.అదనంగా, ఒక డివిజన్ ను తప్పకుండా బీరంగూడ డివిజన్ గా పేరుపెట్టవలసిందిగా మనవి మొత్తం జనాభా 1,00,000 ఉన్నందున, ప్రతి డివిజన్‌కు సుమారు 25,000 మంది జనాభా మించకుండా విభజించగలరని మనవి.కావున, మా ప్రాంత ప్రజల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుని, ప్రస్తుత డిలిమిటేషన్ పునర్విమర్శించి, తగు సవరణలు చేయవలసిందిగా కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మున్సిపాలిటీ అధ్యక్షులు జీ. శశిధర్ రెడ్డి, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి టెంపుల్ చైర్మన్ భైసా సుధాకర్ యాదవ్,అమీన్పూర్ మాజీ కౌన్సిలర్ మున్న, - అమీన్పూర్ మహేష్ , కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ నవీన్ ముదిరాజ్, మన్నే రవీందర్ , దుద్యాల సత్యనారాయణ, ,చెంద్ర శేఖర్, మహేష్ గౌడ్ , నరేష్ యాదవ్ , మల్లేష్ యాదవ్ , దీపక్ గౌడ్ , రాజు , శ్రీనివాస్ , ప్రకాష్ , రాఘవ్ ,వల్లభ ,ముఖ్య కార్యదర్శి మెంబర్ పాల్గొన్నారు..

# మూడవ విడత ఎన్నికల నిర్వహణకు జిల్లాలో పటిష్ట భద్రత

**- 7 మండలాలను 40 రూట్లుగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు**

**- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాల మోహరింపు జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాసరావు**

మెదక్ మెదక్ డిసెంబర్ 16 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి

మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు మెదక్ జిల్లా వ్యాప్తంగా 750 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించినట్లు తెలిపారు.మూడవ విడత ఎన్నికల నేపథ్యంలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో, నిస్పక్షపాతంగా, నిరరేయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎన్నికలను నిర్వహించాలని ఎస్పీ సూచించారు. శివంపేట్, మండలంలో ఎన్నికల విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బందికి శివంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్.కే. ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఎస్పీ భద్రతాపరమైన సూచనలు చేశారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, 7 మండలాలను మొత్తం 40 రూట్లుగా విభజించి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే స్పందించేందుకు రూట్ మొబైల్ పార్టీలు, ఇన్స్పెక్టర్ల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్, డియస్పి ల ఆధ్వర్యంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని రూట్లు, వాటి పరిధిలో ఉన్న గ్రామాలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, అక్కడ నియమించిన పోలీసు అధికారుల వివరాలపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాల వద్ద పాటించాల్సిన నియమాలను వివరించారు. ఎన్నికల సమయంలో సమస్యలు స ృష్టించే వారిపై చట్టప్రకారం కఠిన





చర్యలు తీసుకోవాలని, పోలింగ్ రోజు నుంచి కౌంటింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల వద్ద బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 163 అమల్లో ఉంటుందని, పోలింగ్ కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో అనవసర వ్యక్తులను అనుమతించకూడదని తెలిపారు. ఓటర్లు సెల్‌ఫోన్లు, వాటర్ బాటిల్స్, ఇంక్ బాటిల్స్, ఇతర హానికర వస్తువులు తీసుకురాకుండా క్షుణ?ంగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవ ఊరేగింపులు, ర్యాలీలు నిర్వహించేందుకు అనుమతి లేదని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ డియస్పి నరేందర్ గౌడ్, సీఐ రంగా క ృష?, ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి,ఆర్ఐ శైలందర్, ఎసై లు సిబ్బంది పాల్గొన్నారు.

epaper.medaktoday.net

మెదక్ టుడే

బుధవారం, 17 డిసెంబర్ 2025

# నిర్మల్ జిల్లాలో సరికొత్త విప్లవం.. మాతృ మరణాలకు అడ్డుకట్ట వేసిన పథకం.. తాజా గణాంకాలు ఇవే.




**నిర్మల్ జిల్లాలో** మాతృ మరణాలను తగ్గించేందుకు కలెక్టర్ అభిలాష అభినవ్ సారథ్యంలో ప్రారంభించిన 'అమ్మ రక్షిత' పథకం అదుతే ఫలితాలనిస్తోంది. 2030 నాటికి మాతృ మరణాలు లేని జిల్లాగా నిర్మల్‌ను మార్చడమే దీని లక్ష్యం. ఈ పథకం ద్వారా గర్భిణీలకు టిఫా స్కాన్, 2డి ఎకో వంటి ఆధునిక పరీక్షలతో పాటు రక్తహీనత నివారణకు ఐరన్ మాత్రలు అందిస్తున్నారు. అత్యవసర స్థితిలో ఉన్న గర్భిణీలను గుర్తించేందుకు కలర్ కోడింగ్ విధానాన్ని అమలు చేస్తున్నారు. పకడ్బందీ పర్యవేక్షణ కారణంగా గతంలో కంటే మాతృ మరణాల సంఖ్య గణనీయంగా తగ్గింది. తల్లీబిడ్డల క్షేమం కోసం హెల్ప్ డెస్క్‌లు, టెలిమెడిసిన్ సేవలను కూడా అందుబాటులోకి తెచ్చారు.నిర్మల్ జిల్లాలో గర్భిణీ స్త్రీల ఆరోగ్యం, రక్షణ కోసం ప్రవేశపెట్టిన అమ్మ రక్షిత పథకం అదుతేమైన ఫలితాలను ఇస్తోంది. 2024 డిసెంబర్ 14న ప్రారంభమైన ఈ కార్యక్రమం.. ఆధునిక సాంకేతికత, వైద్య నిపుణుల పర్యవేక్షణతో తల్లీబిడ్డల మరణాలను గణనీయంగా తగ్గించగలిగింది. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రత్యేక చొరవతో.. 2030 నాటికి నిర్మల్ జిల్లాను మాతృ మరణాలు లేని జిల్లాగా తీర్చిదిద్దడమే ఈ పథకం ప్రధాన లక్ష్యం.గణాంకాలు ఏం చెబుతున్నాయి?గత కొన్నేళ్లలో మాతృ మరణాల రేటును గమనిస్తే ఈ పథకం ప్రాముఖ్యత అర్థమవుతుంది. 2020-21లో.. 11,060 ప్రసవాలలో 12 మంది తల్లులు మరణించారు. 2021-22లో.. మరణాల సంఖ్య 18కి పెరిగింది.2023-24లో.. పకడ్బందీ చర్యల వల్ల మరణాల సంఖ్య 4కి తగ్గింది. 2024-25 (తొలి 9 నెలలు)లో కేవలం 3 మరణాలు మాత్రమే సంభవించాయి. 2024 డిసెంబర్ నుండి 2025 అక్టోబర్ మధ్య కాలంలో 1,173 సాధారణ ప్రసవాలు జరగగా.. 3,113 సిజేరియన్ ప్రసవాలు జరిగాయి.నిర్మల్ లోని మాతా శిశు సంరక్షణ కేంద్రం (%వీజు%) , బైంసా ఏరియా ఆసుపత్రిలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. ఆరుగురు సూపర్‌వైజర్లు ప్రతిరోజూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను (%%) సందర్శించి గర్భిణీలకు రక్తహీనత పరీక్షలు చేయిస్తారు. గర్భం దాల్చిన 20వ వారంలో తప్పనిసరిగా టిఫా స్కాన్ ఎ జరిగేలా చూస్తారు. క్షేత్రస్థాయి సిబ్బందికి, పెద్దాసుపత్రులకు మధ్య వీరు ఒక వారధిలా పనిచేస్తారు.గర్భిణీలకు కేవలం సాధారణ పరీక్షలే కాకుండా.. గుండె సంబంధిత సమస్యలను గుర్తించడానికి 2డి ఎకో పరీక్షలు నిర్వహిస్తున్నారు. టెలిమెడిసిన్ ద్వారా వారానికోసారి గైనకాలజిస్టులతో ఆన్‌లైన్ సంప్రదింపులు జరిపిస్తున్నారు. ప్రసవానంతర వచ్చే ఆందోళన, కుంగుబాటు వంటి సమస్యల పరిష్కారానికి మానసిక ఆరోగ్య సేవలను కూడా అందిస్తున్నారు.రక్తహీనతను తగ్గించేందుకు ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు.. క్యాల్షియం సప్లిమెంట్లను ఉచితంగా అందజేస్తున్నారు. గర్భిణీలను వారి ఆరోగ్య పరిస్థితిని బట్టి మూడు రకాలుగా విభజిస్తారు. అందులో రెడ్ ().. అత్యంత ప్రమాదకర స్థితి, పింక్ ).. మధ్యస్థ ప్రమాదం, గ్రీన్ ().. క్షేమంగా ఉన్నవారు. ఆయుష్ డాక్టర్ల పర్యవేక్షణలో ప్రీనేటల్ యోగా, స్థానిక పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్నారు.అమ్మ రక్షిత పథకం ఎందరో తల్లుల ప్రాణాలను కాపాడింది. ఉదాహరణకు.. తీవ్ర రక్తహీనతతో బాధపడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఒక గర్భిణీకి తక్షణమే రక్తమార్పిడి , గుండె చికిత్స అందించి ప్రాణాలు కాపాడారు. అలాగే.. గర్భాశయం చిట్లిపోయిన స్థితిలో వచ్చిన మరో మహిళకు అత్యవసరంగా ఆపరేషన్ చేసి ఆరోగ్యకరమైన బాబును ప్రసవించేలా చేశారు. ఇవన్నీ ఈ పథకం ద్వారా సమకూరిన నిపుణుల పర్యవేక్షణ వల్లే సాధ్యమయ్యాయి.

# దుబ్బాక నియోజకవర్గ ప్రజల మద్దతుతో ఈ స్థాయికి ఎదిగా : మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్



**రాయపోల్, డిసెంబర్ 16 :** గ్రామాల్లో పేదలకు ఆపద సంపద ఉంటే తాను ఎల్లప్పుడూ అండగా ఉండి వారి కుటుంబ సభ్యులను ఓదారుస్తున్నానని మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోనిమంతూర్ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన బొడ్డు మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బొడ్డు మల్లయ్య తనకు 30 సంవత్సరాలు అనుబంధం ఉందని గుర్తు చేశారు. ఆయన మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తనకు పదవి ఉన్నా లేకున్నా ఆపదలో ఉన్న పేదలను ఆదుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రాంత ప్రజలతో 30 సంవత్సరాలు అనుబంధం ఉందని. ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకోనిలేనిదని పేర్కొన్నారు. రాజకీయాలు ఎప్పటికీ శాశ్వతం కాదని. పదవిలో ఉన్నప్పుడు ప్రజల మధ్యన ఉండి ప్రజల హృదయాలను గెలుచుకోవాలని అన్నారు.దుబ్బాక నియోజకవర్గం ప్రజల మద్దతుతో తాను ఈ స్థాయికి ఎదిగానని వారి రుణం తీర్చుకోలేనిదని పేర్కొన్నారు. గత 30 ఏళ్లుగా పదవి ఉన్నా లేకున్నా పేదల స్థితిగతులను అర్థం చేసుకుని దాతల సహకారంతో పేదలకు ఎన్నో రకాల సహాయ సహకారాలు అందించామని గుర్తు చేశారు. ముఖ్యంగా రంజాన్, దసరా పండుగలకు కుల మతాలకు అతీతంగా అందరికీ సహాయం అందించామని గుర్తు చేశారు. తనకు రాజకీయాలపై దృష్టి లేదని.. అవకాశం వస్తే ప్రజల ఆదరాభిమానాల మేరకు పనిచేస్తామని పేర్కొన్నారు.కేసీఆర్ పేదలకు ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు..తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ పేదలకు ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ప్రస్తుతం జరుగుతున్న పంచాయతీ పోరులో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అత్యధిక స్థానాలు గెలుపొందడం సంతోషంగా ఉందన్నారు. మాజీమంత్రి హరీష్ రావు.దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో గులాబీ జెండా రెపరెపలాడేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఆయన వెంట మంతూర్ నూతన సర్పంచ్ పర్వేజ్ అహ్మద్, రాయపోల్ తాజా మాజీ జెడ్పిటిసి యాదగిరి. ఉమ్మడి మండల బీఆర్ఎస్ నాయకులు చింతకింది మంజూరు. పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలింగ్ జరిగే మండలాల్లో,గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద బి ఎస్ ఎన్ 163 చట్టం అమల్లో ఉంటుంది కలెక్టర్ రాహుల్ రాజ్

**- పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి.**

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్**




**మెదక్ జిల్లా కొల్చారం మండలం డిసెంబర్ 16 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలింగ్ జరిగే మండలాల్లో,గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద బి ఎస్ ఎన్ 163 చట్టం అమల్లో ఉంటుందిలికలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.మంగళవారం కొల్చారం మండల కేంద్రంలోని వెంకటేశ్వర గార్డెన్లో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్ ను గ్రామ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ 161 సర్పంచ్ స్థానాలకు, 1220 వార్డు స్థానాలకు మూడో విడత ఎన్నికలకు ఏర్పాటులు పూర్తి చేయడం. ఈ జరిగిందని, విధులు నిర్వహించే అధికారులు క్రమశిక్షణగా విధులు నిర్వహించడానికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి బ్యాలెట్ బాక్సులతో బయలుదేరడం జరిగిందని,పోలింగ్ స్టేషన్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. మొదటి రెండో విడత పోలింగ్ నమోదులో మెదక్ జిల్లా 89% నమోదయిందని రాష్ట్రంలో 05 స్థానంలో ఉన్నదన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకుని ఓటింగ్ శాతం నమోదులో మన జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలన్నారు..గ్రామ పంచాయితీ ఎన్నికలను విజయవంతం చేసేందుకు విధులు నిర్వహించే అధికారులు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని సూచించారు.ప్రిసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది తమకు ఇచ్చే పోలింగ్ సామాగ్రిని చెక్ లిస్ట్ లో సరిచూసుకోవాలని, ఏమైనా సామాగ్రి లేకుంటే వెంటనే రిటర్నింగ్ అధికారుల దృష్టికి తీసుకొస్తే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆయా గ్రామ పంచాయతీలలోని పోలింగ్ స్టేషన్లకు వెళ్లాక ఇబ్బంది పడకుండా పోలింగ్ నిర్వహణకు అవసరమైన ప్రతి ఒక్క వస్తువును ప్రీసైడింగ్ అధికారులు తమ వద్ద ఉంచుకోవాలన్నారు. గ్రామ పంచాయతీ మూడో విడతఎన్నికలు జరుగు ఆయా మండలాలగ్రామపంచాయతీలలో 163 బి ఎన్ఎస్ చట్టం పగడ్బందీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. సైలెన్స్ పీరియడ్ అమలులోకి వస్తుందని తెలిపారు.పోలింగ్ ముగిసే వరకు ఎలాంటి బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు, ఏ విధమైన ప్రచారాలు నిర్వహించరాదని ఆయన స్పష్టం చేశారు. సైలెన్స్ పీరియడ్‌లో ప్రజలు గుంపులుగా చేరరాదని స్పష్టం చేశారు. పోలింగ్‌కు ముందు మరియు పోలింగ్ సమయంలో యంత్రాంగం పటిష్ట పర్యవేక్షణ చేపట్టాలని, ఎలాంటి ఎన్నికల ఉల్లంఘనలు జరుగకుండా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని, ఏదేని ఉల్లంఘన జరిగినట్లు గమనిస్తే ఎన్నికల సంగం ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకోబడునని అన్నారు. 15 సాయంత్రం ఐదు గంటల నుండి 163 బి. ఎన్.ఎస్చట్టం 18 వ తారీకు ఉదయం 10 గంటల వరకు ఉంటుందని తెలిపారు.జిల్లాలో ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ ఎన్నికల సంగం మార్గదర్శకాలు పాటించాలని ఆయన ప్రజలకుసూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ అందుబాటులో ఉంటాం మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్





**అమీన్పూర్ డిసెంబర్ 16 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

అమీన్పూర్ ప్రజలందరూ కలిసిమెలిసి ఉండేందుకు పండుగలు ఎంతో దోహద పడతాయని అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నర్సింహా గౌడ్ అన్నారు. సోమవారం నాడు అమీన్పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని మల్లికార్జున హిల్స్ క్రిస్టియన్ సోదరులకు క్రిస్టియన్ పర్వదినం పండుగను పురస్కరించుకొని వారికి లక్ష రూపాయల విరాళాన్ని ఆయన సొంతవిరాళాన్ని ఆయన చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా నరసింహ గౌడ్ మాట్లాడుతూ అమీన్పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని ప్రజలందరికీ నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని అన్నారు. క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని క్రిస్టియన్ సోదరులకు లక్ష రూపాయల విరాళాన్ని అందించడం పట్ల క్రిస్టియన్ సోదరులు నరసింహ గౌడ్ ను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున హిల్స్ కాలనీ ప్రెసిడెంట్ మరియు కాలనీవాసులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హవేలి ఘనపూర్ సెర్ప్ బోర్డుకు నోచుకోని కార్యాలయం

**- కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోకు నోచుకోలేని దుస్థితి**

**- అధికారులు మారుతున్న కార్యాలయంముందు బోర్డు ఉండాలి కానీ నాంకే వస్తూ గేటు బోర్డు పెట్టారు అది ఏ మహిళ కు కానీ కనిపించదు ఇది అధికారుల నిర్లక్ష్యం అధికారులదే పట్టించుకోని సంబంధిత అధికారి డిఆర్డిఏ శ్రీనివాసరావు**

**- కార్యాలయం బోర్డు లేక అవస్థలు పడుతున్న మహిళలు**

**- సమాచార హక్కు చట్టం 2005 అధికారుల పేర్లతో బోర్డు లేకపోవడం విడ్డూరంగా ఉంది**

**- అద్దె గృహల్లో కొన్ని సంవత్సరాలుగాకార్యకలాపాలు జరుగుతున్నాయి**

**- దీనిపై జిల్లా యంత్రాంగం కన్నెత్తి చూడకపోవడం గమనార్హం మండల స్థాయిలో ఉన్న కార్యాలయాలపై క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టని జిల్లా యంత్రాంగం**

**-ఈ సమస్యపై తక్షణమే జిల్లా యంత్రం స్పందించి అధికారులపై చట్టపరమైన కఠిన చర్యల తీసుకోవాలని మహిళలు ప్రజలు కోరుతున్నారు**



**మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం డిసెంబర్ 16 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** మండల కేంద్రమైన హవేలీ ఘనపూర్ లో సెర్ప్ గ్రామీణ పేదరిక నిర్మూల సంఘం సంస్థ యొక్క లక్ష్యం గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం తగ్గించడం గ్రామీణ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడం కార్యాలయానికి బోర్డు ఏర్పాటు చేయకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోకు నోచుకోలేని దుస్థితిలో ఉన్న అధికారులు అద్దె గృహాల్లో కొన్ని సంవత్సరాలుగా గ్రామీణ మహిళలకు స్వయం ఉపాధి కల్పించాల్సిన సంస్థలే అద్దె కార్యాలయాల్లో కార్యకలాపాలు జరపడం గురించి ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తుంది దీనిపై పై అధికారులు సంబంధిత అధికారులు జిల్లా యంత్రాంగం కన్నెత్తి చూడకపోవడం కేవలం అధికారుల అశ్రద్ధ మండల స్థాయిలో ఉన్న కార్యాలయాలపై క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టని సంబంధింత జిల్లా యంత్రాంగం అధికారి అయిన డిఆర్డిఏ శ్రీనివాసరావు ఈ సమస్యపై తక్షణమే జిల్లా యంత్రాంగం స్పందించి చట్టపరమైన కఠిన చర్యలు అధికారులపై ప్రజలు తీసుకోవాలన్నారు

మెదక్ టుడే
MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
బుధవారం, 17 డిసెంబర్ 2025

# పహల్గాం ఉగ్రదాడి కేసు ఛార్జిషీట్ దాఖలు చేసిన ఎన్ఐఏ

**జమ్ముకశ్మీర్ :** పహల్గాం ఉగ్రదాడిలో జాతీయ దర్యాప్తు సంస్థ–జమ్ముకశ్మీర్ లోని ప్రత్యేక కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఉగ్రవాద సంస్థలు లష్కరే తోయిబా, ది రెసిస్టెన్స్ ఫ్రంట్ సహా ఏడుగురిని నిందితులుగా పేర్కొంది. పహల్గాం ఉగ్రదాడికి లష్కరే తొయిబా, ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌లు ప్రణాళిక చేసి అమలు చేశాయని ఛార్జిషీట్‌లో వెల్లడించింది. పాకిస్థాన్ హ్యాండ్లర్ సాజిద్ జాట్‌ను నిందితుడిగా చేర్చింది. ఈ మేరకు పహల్గాం ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్ కుట్ర, నిందితుల పాత్రలు, వాటి సాక్ష్యాలను వివరిస్తూ ఎన్?ఐఏ 1597 పేజీల అభియోగ పత్రంతో ఛార్జిషీట్‌ను రూపొందించింది.పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తోయిబా (ఎల్‌ఈటీ), దాని అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' (టీఆర్ఎఫ్) ఈ దాడికి కుట్రపన్ని, అమలు చేసినట్లు ఎన్ఐఏ తన ఛార్జిషీట్‌లో పేర్కొంది. పాక్‌కు చెందిన సాజిద్ జాట్ అనే హ్యాండ్లర్ పేరును చేర్చింది. ముగ్గురు పాకిస్థానీ ఉగ్రవాదులు ఫైజల్ జాట్ ఎలియాస్ సులేమాన్ షా, హబీబ్ తాహిర్ ఎలియాస్ జిబ్రాన్, హమ్జా అఫ్గానీలు మృతి చెందినట్లు పేర్కొంది. ఈ ఏడాది జులై 29న జరిపిన 'ఆపరేషన్ మహాదేవ్'లో శ్రీనగర్ సమీపంలోని దచీగామ్‌లో హతమైనట్లు పేర్కొంది. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించిన పర్వైజ్ అహ్మద్, బషీర్ అహ్మద్ జోథర్‌ల పేర్లను పొందుపర్చింది. దాదాపు ఎనిమిది నెలల పాటు సమగ్ర శాస్త్రీయ దర్యాప్తు నిర్వహించిన ఎన్ఐఏ ఈ కేసులో పాకిస్థాన్ ప్రమేయం ఉన్నట్లు గుర్తించింది.




ఈ ఉగ్రదాడిలో పాల్గొన్న ముగ్గురు ముష్కరుల వివరాలను పర్వేజ్, బషీర్ అహ్మద్‌లు వెల్లడించారని ఎన్ఐఏ తెలిపింది. ముగ్గురు ముష్కరులు పాకిస్థాన్‌కు చెందిన పౌరులని వారికి నిషేధిత ఉగ్రసంస్థ లష్కరే తొయిబాతో సంబంధాలున్నాయని ఛార్జిషీట్‌లో పేర్కొంది. దాడి జరిగిన తర్వాత దాదాపు 8 నెలల పాటు సమగ్ర దర్యాప్తు నిర్వహించిన ఎన్ఐఏ, ఈ కేసులో పాకిస్థాన్ ప్రమేయం ఉన్నట్లు గుర్తించింది.అసలేం జరిగిదంటే? అయితే ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్ పహల్గాంలోని పర్యాటక ప్రాంతం బైసరన్ లోయ వద్ద ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడ్డారు. కుటుంబ సభ్యులతో కలిసి సేదతీరుతున్న పర్యాటకులపై అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. అతి దారుణంగా 26 మంది ప్రాణాలు తీశారు. హిందువులను లక్ష్యంగా ఈ దాడి జరిగింది. మృతుల్లో కొత్తగా పెళ్లైన యువకులు సైతం ఉన్నారు. ఈ ఉగ్రదాడిని ప్రపంచ దేశాలు సైతం ఖండించాయి. దీనికి టీఆర్ఎఫ్ బాధ్యత వహించి ంది. భారత జాతీయ దర్యాప్తు సంస్థ టీఆర్ఎఫ్ అధిపతి షేక్ సజ్జాద్ గుల్‌ను దాడికి సూత్రధారిగా గుర్తించింది. ఇక ఈ ఘటన కు ప్రతిస్పందనగా భారత్ ఆపరేషన్ సిందూరు చేపట్టింది. పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత త్రివిధ దళాలు దాడులు చేపట్టింది. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసింది. అంతేకాకుండా పాక్?కు జీవనాధారమైన సింధు నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. ఇండియాలో ఉన్న పాక్ పౌరులను తిరిగి స్వదేశానికి పంపించేది. దీంతో ఇరుదేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తత పరిస్థిలు ఏర్పడ్డాయి. చివరికి పాక్ దిగివచ్చింది. ఇరు దేశాల డీఎంఓ చర్చలు కాల్పుల విరమణ ఒప్పందానికి వచ్చాయి. దాడికి బాధ్యత వహించింది, కానీ తరువాత భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరగడంతో వెనక్కి తగ్గింది.

# కుప్పకూలిన స్టాట్యూ ఆఫ్ లిబర్టీ విగ్రహం అసలేం జరిగిందంటే



**బ్రెజిల్ :** ప్రస్తుతం బ్రెజిల్‌ను తీవ్ర తుఫాను అతలాకుతలం చేస్తోంది. ముఖ్యంగా బ్రెజిల్ దక్షిణ భాగాన్ని భారీ వర్షాలు, బలమైన ఈదురు గాలులు వణికిస్తున్నాయి. ఈదురు గాలుల కారణంగా అనేక చెట్లు, విద్యుత్ స్థంభాలు నేలకొరిగాయి. ఈ గాలుల ధాటికి స్టాట్యూ ఆఫ్ లిబర్టీ విగ్రహం చూస్తుండగానే కుప్పకూలిపోయింది. అదేంటి.. స్టాట్యూ ఆఫ్ లిబర్టీ విగ్రహం ఉండేది అమెరికాలో కదా అనుకుంటున్నారా? అవును.. బ్రెజిల్‌లో స్టాట్యూ ఆఫ్ లిబర్టీకి ప్రతిరూపం లాంటి నిర్మాణం ఉంది అగానే గువైబా నగరంలో హావన్ మెగాస్టోర్ బయట ఏర్పాటు చేసిన 24 మీటర్ల ఎత్తైన స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ విగ్రహం కుప్పకూలిపోయిన ఘటన సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయింది. బలమైన గాలుల కారణంగా విగ్రహం మొదట కాస్త వంగినట్టు కనిపించింది. కాసేపటికే అది పూర్తిగా కూలిపోయింది. ఈ విగ్రహాన్ని 2020లో ఓ ప్రైవేట్ రిటైల్ స్టోర్ బయట ఏర్పాటు చేశారు. 24 మీటర్ల విగ్రహాన్ని 11 మీటర్ల ఎత్తైన కాంక్రీట్ బేస్‌పై అమర్చారు. అది తాజాగా కూలిపోయింది .ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది . చాలా మంది అది అమెరికాలోని ప్రఖ్యాత స్టాట్యూ ఆఫ్ లిబర్టీ విగ్రహం అనే అనుకుంటున్నారు. కాగా, తుఫాన్ కారంణంగా దక్షిణ బ్రెజిల్‌లో 90 కిలో మీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తున్నట్టు బ్రెజిల్ పౌర రక్షణ సంస్థ అధికారులు ప్రకటించారు. అప్రతమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప బయటకు రాకూడదని సూచించారు.

# పేరు మార్చే సాకుతో పథకాన్ని రద్దు చేయొచ్చు : 'వీబీ జీ రామ్ జీ'పై ప్రియాంక గాంధీ

**న్యూ ఢిల్లీ :** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం రద్దుపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ పేరు తొలగింపుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పేరు మార్చే సాకుతో పథకాన్ని రద్దు చేయవచ్చున్న అనుమానం వ్యక్తం చేశారు. హామీ చట్టాన్ని రద్దు చేస్తూ ఆ స్థానంలో కేంద్రం కొత్తగా వికసిత్ భారత్ రోజ్ గార్, ఆజీవికా హామీ మిషన్ బిల్లు- 2025ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ బిల్లును కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మంగళవారం లోక్?సభలో ప్రవేశపెట్టారు. కేంద్ర ప్రభుత్వ చర్యను విపక్ష ఎంపీలు తీవ్రంగా వ్యతిరేకించారు. బిల్లును పార్లమెంటరీ స్థాయి సంఘానికి పంపా లని డిమాండ్ చేశారు.లోక్‌సభ నుంచి వాకౌట్ చేసి పార్లమెంట్ ప్రాంగణంలో విపక్షాలు నిరసనలు వ్యక్తం చేశాయి. మహాత్మా గాంధీ పేరు తొలగింపుపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ అభ్యంతరం తెలుపుతూ, నూతన బిల్లు ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరుస్తుందని వ్యాఖ్యానించారు. వెంటనే దీనిని




ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.'ప్రభుత్వం పేర్లు మార్చడంలో నిమగ్నమై ఉన్నట్లుగా కనిపిస్తోంది. ఇది అనవసం ˊమైన ఖర్చుకు దారితీస్తుంది. ఈ పథకానికి మహాత్మా గాంధీ పేరు పెట్టారు. ఆయన జాతిపిత. ఇప్పుడు పేరును మార్చడం లేదా దానిని తొలగించడం ఆయనను అగౌరవపర చడమే అవుతంది. ఎంజీనరేగాను ఆమోదించేటప్పుడు ఒక్క జాతీయ పార్టీ కూడా దీనిని వ్యతిరేకించలేదు. ఇది అందరి సమ్మతి తో రూపొం దించింది. అలాగే ఉపాధిని 100 నుంచి 125 రోజుల కు పెంచుతా ని ప్రతిపాదన కూడా తప్పుదారి పట్టించేది. పైకి చూస్తే వారు పనిదినాలను పెంచుతున్నట్లు కనిపిస్తోంది. కానీ జాగ్రత్తగా ఈ పథకం ముగిసిపోవచ్చు' అని ప్రియాంక గాంధీ ఆరోపించారు.

# గోవా నైట్‌క్లబ్ అగ్నిప్రమాదం కేసు లూథ్రా బ్రదర్స్ అరెస్ట్



**గోవా డిసెంబర్ 16:** గోవాలోని అర్పోరా ప్రాంతంలో డిసెంబర్ 6న జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో 25 మంది మరణించిన ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. 'బిర్చ్ బై రోమియో లేన్' నైట్‌క్లబ్ యజమానులు సౌరభ్, గౌరవ్ లూథ్రా సోదరులను థాయ్‌లాండ్ పోలీసులు అదుపులోకి తీసుకుని, డిసెంబర్ 16న భారత్‌కు డిపోర్ట్ చేశారు.ప్రమాదం జరిగిన వెంటనే థాయ్‌లాండ్‌లోని పుకెట్‌కు పారిపోయిన లూథ్రా సోదరులను ఇంటర్‌పోల్ బ్లూ కార్నర్ నోటీసు ఆధారంగా థాయ్ అధికారులు అరెస్ట్ చేశారు. భారత పాస్‌పోర్టులను రద్దు చేసిన తర్వాత డిపోర్టేషన్ ప్రక్రియ వేగవంతమైంది.బ్యాంకాక్ నుంచి ఢిల్లీకి చేరుకున్న వారిని గోవా పోలీసులు అదుపులోకి తీసుకుని, ఇవాళ పాటియాలా హౌస్ కోర్టులో హాజరుపరిచారు. అక్కడ నుంచి ట్రాన్సిట్ రిమాండ్ తీసుకుని గోవాకు తరలించే అవకాశం ఉంది.ప్రమాదానికి కారణం క్లబ్‌లో జరిగిన ఫైర్ షో సమయంలో ఫైర్‌వర్క్స్ వల్ల మంటలు వ్యాపించడమే అని ప్రాథమిక దర్యాప్తులో తేలింది.ఎమర్జెన్సీ ఎగ్జిట్లు లేకపోవడం, ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించకపోవడం వల్ల పరిస్థితి మరింత దిగజారింది. మ ృతుల్లో ఐదుగురు పర్యాటకులు కాగా, మిగతావారు స్టాఫ్ సభ్యులు. మాజిస్ట్రీ రియల్ ఎంక్వైరీ ప్రకటించింది.ఇప్పటికే క్లబ్ మేనేజర్‌తో పాటు మరో ఐదుగురిని అరెస్ట్ చేశారు. లూథ్రా సోదరులపై కల్పబుల్ హోమిసైడ్, నిర్లక్ష్యం నిబంధనల కింద కేసు నమోదైంది. దర్యాప్తు కొనసాగుతోంది.

# దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతాం: ఎంపీ

**న్యూఢిల్లీ, డిసెంబర్ 16:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం చారిత్రాత్మకమని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అభివరి?ంచారు. ఇలాంటి పథకానికి పేరు మార్చి వికసిత భారత్ – జీ రామ్ జీగా ప్రస్తుతం నామకరణం చేశారని మంగళవారం న్యూఢిల్లీలో ఆయన విమర్శించారు. మహాత్మా గాంధీ పేరు తొలగించడం ఆర్ఎస్ఎస్ %--% బీజేపీ ఆలోచనకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ పథకాన్ని బలపర్చకుండా నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ ఎంపీ నిప్పులు చెరిగారు. కేంద్ర – రాష్ట్ర నిధుల వాటా 40:60గా మార్చడంతో రాష్ట్రాలపై భారం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్రాల్లో నిధులు లేకపోతే పథకం అమలు కష్టమయ్యే పరిస్థితి ఉందన్నారు. 125 రోజులు అంటూనే ఉపాధి హామీని అస్పష్టంగా మార్చారంటూ కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకానికి దేవుడి పేరు పెట్టి ప్రజలను తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారంటూ కేంద్రం తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. మహాత్మా గాంధీ పేరును



చరిత్ర నుంచి తొలగించాలన్న ఉద్దేశంతోనే ఇలా చేశారని విమర్శించారు.ఈ పథకం పేరుతోపాటు అమలులో తీసుకు వచ్చిన మార్పులకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలకు కాంగ్రెస్ పార్టీ దిగుతుందని ఎంపీ చామల స్పష్టం చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో 2005లో ఉపాధి హామీ పథకం ప్రారంభమైందని గుర్తు చేశారు. గ్రామీణ పేద ప్రజలకు 100 రోజుల గ్యారెంటీ ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో అప్పటి కేంద్రం 100% నిధులు కేటాయించిందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు.మరోవైపు నేషనల్ హెరాల్డ్ కేసులో పోలీస్, ఆర్థిక నేరాల విభాగం దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కేసులో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు లేవని కోర్టు సైతం స్పష్టం చేసిందని తెలిపారు. రాహుల్, సోనియా గాంధీలపై కక్ష సాధింపు రాజకీయాలే లక్ష్యంగా ఈడీ కేసు నమోదు చేసిందని ఆరోపించారు. బలమైన ప్రాంతీయ నాయకత్వాన్ని నిర్వీర్యం చేయడానికే కేంద్ర సంస్థలను దుర్వినియోగం చేస్తోందంటూ బీజేపీపై ఎంపీ చామల ఆగ్రహం వ్యక్తం చేశారు.


# మెస్సీ కార్యక్రమంలో గందరగోళం బెంగాల్ క్రీడాశాఖ మంత్రి రాజీనామా



**కోల్‌కతా :** అర్జెంటీనా ఫుట్ బాల్ క్రీడాకారుడు లియోనెల్ మెస్సీ ఇటీవల భారత్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. మొదట అతడు కోల్‌కతా చేరుకున్నాడు. అయితే కోల్‌కతాలో మెస్సీ కార్యక్రమం గందరగోళంగా మారింది. సరైన ఏర్పాట్లు చేయకపోవడంతో ప్రేక్షకులు, మెస్సీ అభిమానులు విధ్వంసానికి దిగారు. ఈ ఘటన పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి పెద్ద మచ్చగా నిలిచిపోయింది. ఈ ఘటనపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చర్యల చేపట్టారు ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ బెంగాల్ క్రీడాశాఖ మంత్రి అరూప్ బిస్వాస్ తాజాగా రాజీనామా చేశారు. వెంటనే ఆయన రాజీనామాను సీఎం మమత బెనర్జీ ఆమోదించారు. 13వ తేదీన జరిగిన ఘటనపై విచారణ కోసం ఇప్పటికే బెంగాల్ ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. ఘటన జరిగిన రోజునే క్రీడాకారులకు మమత క్షమాపణలు చెప్పారు. ఈవెంట్ ఏర్పాటు చేసిన ఆర్గనైజర్లను బెంగాల్ పోలీసులు అరెస్టు చేశార.అలాగే మెస్సీ కార్యక్రమంలో గందరగోళం, విధ్వంసంపై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం డీజీపీ రాజీవ్ కుమార్, బిధన్ నగర్ సీపీ ముఖేష్ కుమార్, యువజన వ్యవహారాలు, క్రీడా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజేష్ కుమార్ సిన్హాలకు షోకాజ్ నోటీస్ జారీ చేసింది. కార్యక్రమం జరిగిన రోజున తన విధులు, బాధ్యతలలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు డీసీపీ అనీష్ సర్కార్‌పై ప్రభుత్వం శాఖాపరమైన చర్యలు ప్రారంభించింది.

# ఢిల్లీ ఆగ్రా హైవేపై 7 బస్సులు, 3 కార్లు ఢీ నలుగురు మృతి- 25మందికి గాయాలు


**ఉత్తర్‌ప్రదేశ్ :** ఉత్తర్‌ప్రదేశ్‌లో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. మంగళవారం తెల్లవారుజామున మధురలోని ఢిల్లీ- ఆగ్రా ఎక్స్‌ప్రెస్ రహదారిపై ఏడు బస్సులు, మూడు కార్లు ఢీకొన్నాయి. భారీగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో నలుగురు సజీవ దహనం కాగా, 25 మందికిపైగా గాయపడ్డారు. మరోవైపు ఈ ఘటనపై స్పందించిన యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ స్పందించారు.పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, మధురలో బల్దేవ్ పోలీస్ స్టేషన్? ప్రాంతంలో మైలురాయి నంబర్ 127 సమీపంలో జరిగింది. పొగ మంచు కారణంగా ఏడు బస్సులు, మూడు కార్లు ఒకదాన్నొకటి ఢీకొన్నాయి. ఈ క్రమంలో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. గాయపడిన 25 మందిని ఆస్పత్రికి తరలించారు. స్థానికుల సమాచారంతో సీనియర్ జిల్లా అధికారులు, అగ్నిమాపక సిబ్బంది, పోలీసు బృందాలు సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ



ప్రమాదంలో వాహనాలు పూర్తిగా కాలిపోయాయి.ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన సీఎం యోగి ఈ రోడ్డు ప్రమాదంపై ఉత్తర్‌ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు.దట్టమైన పొగమంచు కారణంగా ఈ ప్రమాదం జరిగిందని ఎస్పీ శ్లోక్ కుమార్ తెలిపారు. అయోధ్య నుంచి ఢిల్లీ వెళ్తున్న బస్సులు ఢీకొన్నాయని ఆ తర్వాతే మంటలు చెలరేగాయని తెలిపారు. సమాచారం అందిన వెంటనే అధికారులు, అగ్నిమాపక దళం ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చాయని తెలిపారు.

# లడఖ్‌లో పాత హ్యాండ్ గ్రెనేడ్ కలకలం

**లడఖ్ :** ద్రాస్ సెక్టార్ లో పాత హ్యాండ్ గ్రెనేడ్ ఒకటి కలకలం రేపింది. పంద్రాస్ గ్రామం లోని నది సమీపంలో ఈ హ్యాండ్ గ్రెనేడ్‌ను ఆర్మీ జవాన్ లు గుర్తించారు. వెంటనే దీనిపై స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆ తర్వాత పోలీసులు, జవాన్‌లు కలిసి ఆ హ్యాండ్ గ్రెనేడ్‌ను ధ్వంసం చేశారు.ఈ విషయాన్ని లడఖ్ పోలీసులు మీడియాకు వెల్లడించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. అసలు ఆ హ్యాండ్ గ్రెనేడ్ అక్కడికి ఎలా వచ్చింది..? అది ఎన్నేళ్ల క్రితం నాటిది..? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.



# మావోయిస్టు హింసాత్మక ఘటనలు 81శాతం తగ్గుముఖం

**న్యూ ఢిల్లీ :** గత 15 సంవత్సరాల్లో వామపక్ష తీవ్రవాదానికి సంబంధించిన హింసాత్మక సంఘనటలు తగ్గుముఖం 89శాతం వరకు తగ్గుముఖం పట్టాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. 2010లో గరిష్టంగా 1,936 ఘటనలు నమోదవగా.. 2025 నాటికి 222కు చేరాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ లోక్‌సభలో ఓ ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. వామపక్ష తీవ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు తీసుకువచ్చిన జాతీయ విధానం-కార్యచరణ ప్రణాళిక సమర్థవంతంగా అమలవుతోందన్నారు. పౌరులు, సిబ్బంది మరణాలు 2010లో గరిష్టంగా 1,005 ఉండగా.. 91శాతం తగ్గి 2025 నాటికి 95కు చేరాయని పేర్కొన్నారు. ప్రభావిత జిల్లాల సంఖ్య ఏప్రిల్ 2018లో 126 నుంచి 90కి, జులై



2021లో 70కి, ఏప్రిల్ 2024లో 38కి, ఈ ఏడాది ఏప్రిల్ నాటికి 18, అక్టోబర్ వరకు కేవలం 11కి తగ్గాయన్నారు. ప్రస్తుతం మూడు జిల్లాలు మాత్రమే ప్రభావిత జిల్లాలుగా వర్గీకరించామన్నారు.గిరిజన, మారుమూల ప్రాంతాల అభివ ృద్ధిపై ప్రభుత్వం ద ృష్టి పెట్టడం మావోయిజం మూల కారణాలను పరిష్కరించిందన్నారు. మెరుగైన శాంతిభద్రతలు, భద్రతా పరిస్థితులు, మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు పెట్టుబడుల పెరుగులతో సహా మెరుగైన ఆర్థిక అభివ ృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని స ృష్టించాయన్నారు. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో చేరేలా ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్రాలు సమగ్ర లొంగుబాటు–పునరావాస విధానాలను రూపొందించాయన్నారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..